ముల్కనూరులో మంత్రి పొన్నం మార్నింగ్ వాక్

ముల్కనూరులో పారిశుధ్య కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి/ఎల్కతుర్తి : ముల్కనూరులో బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డితో కలిసి మార్నింగ్ వాక్ చేశారు. ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం నుంచి సుమారు రెండు కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేశారు. రోడ్డుకిరువైపులా ఉన్న ప్రజలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బస్టాండ్‌లోని హోటల్‌లో అల్పాహారం చేశారు. కాగా, ఎల్కతుర్తిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. గ్రామాల వారీగా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని తెలిపారు. ఎల్కతుర్తిలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఏర్పాటుకు కృషి చేస్తానని, దేవాదుల, గౌరవెల్లి ప్రాజెక్టుల ద్వారా సాగు నీటిని అందిస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, నాయకులు గోలి రాజేశ్వర్‌రావు, సుకినె సంతాజీ, చల్లా మల్లారెడ్డి పాల్గొన్నారు.

250 యూనిట్ల ఉచిత కరెంట్‌పై హర్షం

హనుమకొండ చౌరస్తా : నాయీ బ్రాహ్మణులు, రజకులకు గత ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ కరెంటును కాంగ్రెస్ సర్కారు కూడా కొనసాగిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడంపై నాయీబ్రాహ్మణ యువసేన బాధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు శ్యామ్, పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలిపాక సతీశ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి సురేఖ

కరీమాబాద్/సంగెం, జనవరి 5 : జాతీయ పక్షుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్‌ను మంత్రి కొండా సురేఖ శుక్రవారం ఉర్సులో ఆవిష్కరించారు. అలాగే, సంగెం మండలంలోని మొండ్రాయికి చెందిన వీరగోని సుమలత కిడ్నీల వ్యాధితో బాధపడుతుండగా ఆమెకు రూ 2.50లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ అందజేశారు.

డిగ్రీ పరీక్షల్లో ఐదుగురి డిబార్

హనుమకొండ చౌరస్తా, జనవరి 5 : కేయూ పరిధిలో శుక్రవారం జరిగిన డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో ఐదుగురిని డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య మల్లారెడ్డి, అదనపు అధికారి తిరుమలాదేవి తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లో ముగ్గురు, ఉమ్మడి వరంగల్‌లో ఇద్దరు ఉన్నారని వారు వివరించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited Hanamkonda Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Rupireddy Pavani W/o Suryaprakash Resident of H.No. 3-58, Ayodhyapur, Gudur, Warangal Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

వరంగల్ జిల్లా రిజిస్ట్రారు, నర్సంపేట సబ్ రిజిస్ట్రారు గారి పరిధిలోని జిల్లా పరిషత్ వరంగల్, మండల పరిషత్ నర్సంపేట, మున్సిపాలిటీ నర్సంపేట, రెవెన్యూ గ్రామము నర్సంపేట, నర్సంపేట మున్సిపాలిటీ/రెవెన్యూ పరిధిలో సర్వే నెం. 341/A, 344/A, 343/C, 344/C లలో ప్లాట్ నెంబర్లు, 90, 91, & 92 లలో వార్డు నెం. 18 (నెహ్రూనగర్ & ఎరుకల నగర్)లో ఖాళీస్థల విస్తీర్ణం: 438.50 చ.గ.లు సమము 366.63 చ.మీ.లు గల దానికి హద్దులు: ఉత్తరం: 22 ఫీట్ల ప్రపోజ్డ్ రోడ్డు, దక్షిణం: దారం శ్రేయస్‌కుమార్ గారు & ఇతరుల ప్లాటు, తూర్పు: దారం శ్రేయస్‌కుమార్ గారు మరియు ఇతరుల ప్లాటు, పడమర: కాంతాల జనార్దన్ రెడ్డి గారు మరియు ఇతరుల ప్లాటు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

'ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న బీజేపీ'

వరంగల్ చౌరస్తా, జనవరి 5: బీజేపీ అధికార దాహంతో దేశ రాజకీయాలను అస్థిరపరుస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలస్తున్నదని ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి ధ్వజమెత్తారు. శుక్రవారం వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న ఓంకార్ భవన్‌లో కన్నం వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో కుమారస్వామి మాట్లాడారు. దేశ ప్రయోజనాల కోసం పోరాటాలు చేస్తున్న పార్టీలను టార్గెట్ చేస్తూ నాయకులపై నిర్బంధ చర్యలకు బీజేపీ పాల్పడుతున్నదని ఆరోపించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్, సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, మంద రవి, నాగెల్లి కొమురయ్య, పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న 'ప్రజాపాలన'

- గ్రేటర్‌లో రెండున్నర లక్షలకు చేరుకున్న దరఖాస్తులు
- హనుమకొండ జిల్లాలో 2,23,816 అప్లికేషన్లు
- పలుచోట్ల స్వీకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

సంగెం : చింతలపల్లి గ్రామసభలో సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి


శాయంపేట : పెద్దకోడెపాక సభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

వరంగల్/హనుమకొండ, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన సభలు శనివారంతో ముగియనుంది. ఇప్పటి వరకు గ్రేటర్ పరిధిలోని 66 డివిజన్లలో సుమారు రెండున్నర లక్షల దరఖాస్తులను స్వీకరించారు. అలాగే, హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 2,23,816మంది నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.

ఐనవోలు: నర్సింహులగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

'ప్రజాపాలన'ను వినియోగించుకోవాలి

ఐనవోలు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మండలంలోని నర్సింహులగూడెం, ముల్కలగూడెంలో శుక్రవారం ఆమె దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. కలెక్టర్ వెంట మండల స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు, తహసీల్దార్ విక్రమ్‌కుమార్, ఎంపీడీవో వెంకటరమణ ఉన్నారు.

ఎన్నికల హామీలు నెరవేరుస్తాం

సంగెం : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకే ప్రజాపాలన కార్యక్రమం చేపట్టినట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాట్రపల్లి, చింతలపల్లిలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి అధికారులు సహకరించాలన్నారు. చివరి దరఖాస్తు వచ్చేవరకూ అధికారులు గ్రామాల్లోనే ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కందకట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఏవో యాకయ్య, ఎంపీవో కొమురయ్య, సర్పంచ్‌లు సాగర్‌రెడ్డి, ఇండ్ల రవికుమార్ పాల్గొన్నారు.

లంచాలు తీసుకుంటే కఠిన చర్యలు

శాయంపేట : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఎవరైనా ఒక్క రూపాయి లంచం తీసుకున్నా కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. మండలంలోని పెద్దకోడెపాకలో అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీ పథకాలు నిరుపేదలకు అందించడమే లక్ష్యమన్నారు. ఆడబిడ్డ పెండ్లి సమయంలో రూ.లక్ష, తులం బంగారం ఇస్తామన్నారు. అనంతరం ముగ్గురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. స్పెషలాఫీసర్ హరిప్రసాద్, తహసీల్దార్ సుభాషిణి, సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి పాల్గొన్నారు.

దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి

హనుమకొండ/వరంగల్/కమలాపూర్, జనవరి 5: ప్రజాపాలన దరఖాస్తుల డేటాను వెబ్ సైట్‌లో నమోదు చేయాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య సూచించారు. శుక్రవారం ఆయా కలెక్టరేట్లలో వేర్వేరుగా జరిగిన ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. శుక్రవారం నుంచే డేటా ఎంట్రీ ప్రారంభించాలని ఆదేశించారు. 12 నాటికి అన్ని వివరాలు నమోదు చేసేలా అధికారులు, ఆపరేటర్లు కృషి చేయాలన్నారు. దరఖాస్తులను వెబ్ సైట్‌లో నమోదు చేసే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హనుమకొండ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జడ్పీ సీఈవో వెంకటేశ్వర్ రావు, వరంగల్ కలెక్టరేట్‌లో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జీవరత్నం, డీపీవో కల్పన, పశుసంవర్ధక శాఖ జేడీ బాలకృష్ణ పాల్గొన్నారు. అలాగే, డీఆర్డీవో కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణలో వరంగల్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అవగాహన కల్పించారు. ఆమె వెంట జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్డీవో సంపత్‌రావు, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ జోనా, డీసీవో సంజీవరెడ్డి ఉన్నారు. కాగా, కమలాపూర్ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా సందర్శించి, అభయహస్తం దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలని సిబ్బందికి సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కమలాపూర్, జనవరి 5 : మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన మండ దేవరాజు (21)రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు సీఐ సంజీవ్ శుక్రవారం తెలిపారు. దేవరాజు ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గురువారం స్నేహితులను కలిసి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. రాత్రి 8:30గంటలు అవుతున్నా రాకపోవడంతో ఫోన్ చేయగా వస్తున్న ట్లు తెలిపాడు. గంట సేపటికే గూడూరు నుంచి అంబాల వెళ్లే మార్గంలో ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీ కొని మృతి చెందాడు. తల్లి సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఎంపీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, జనవరి 5 : పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కలెక్టరేట్‌లో సీపీ అంబర్ కిశోర్ ఝాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయాలని, సెక్టార్ పోలీస్ అధికారుల నియామకం త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతల నిర్వహణ ఎంతో కీలకమన్నారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ బారి, ఏసీపీలు జితేందర్ రెడ్డి, కిరణ్‌కుమార్, కిశోర్ కుమార్, ఆర్డీవో రమేశ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, జిల్లా సహకార అధికారి నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైద్యం అందక గర్భంలోనే శిశువు మృతి

- నర్సంపేటలో ఆలస్యంగా వెలుగులోకి..
- దవాఖాన ఎదుట బంధువుల ఆందోళన

నర్సంపేట, జనవరి 4: వైద్యం అందక గర్భంలోనే శిశువు మృతి చెందిన ఘటన నర్సంపేటలోని ప్రభుత్వ దవాఖానలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బంధువుల కథనం ప్రకారం.. నర్సంపేటలోని వల్లభ్‌నగర్‌కు చెందిన సంగాల శివకృష్ణ భార్య మమత పురిటినొప్పులతో డిసెంబర్ 30న పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో చేరింది. ఆ సమయంలో సర్జరీ చేసే గైనకాలజిస్ట్ అందుబాటులో లేకపోవడంతో ఆమెకు సరైన వైద్యం అందలేదు. దీంతో బీపీ పెరిగి గర్భంలోనే శిశువు మృతి చెందింది. ఆలస్యంగా విషయం తెలుసుకున్న ఆమె కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుక్రవారం దవాఖాన ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆస్పత్రిలో శిక్షణకు వచ్చిన నర్సులు, అనుభవం లేని సిబ్బందితో వైద్యం చేయించడంతోనే శిశువు మరణించిందని వారు ఆరోపించారు. ఈ విషయమై డాక్టర్లను ప్రశ్నించడంతో నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని మమత కుటుంబ సభ్యులు ధ్వజమెత్తారు. శిశువు మృతికి కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ధర్మసమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై దవాఖాన సూపరింటెండెంట్ గోపాల్‌ను వివరణ కోరగా ఇందులో డాక్టర్ల నిర్లక్ష్యం లేదని తెలిపారు.

అన్నపై దాడి చేసిన తమ్ముడికి జైలు

ఎల్కతుర్తి, జనవరి 5 : భూమి విషయంలో అన్నపై దాడి చేసిన తమ్ముడికి 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 4వేల జరిమానా విధిస్తూ హనుమకొండ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి శ్రీనివాసులు శుక్రవారం తీర్పు నిచ్చినట్లు కోర్టు కానిస్టేబుల్ రవి చెప్పారు. మండలంలోని దామెర గ్రామానికి చెందిన సాతూరి వీరయ్యకు ముగ్గురు కుమారులు కాగా, 4 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. వీరయ్య కుమారులకు ఎకరం చొప్పున పంచి ఒక ఎకరం తన పేరుపై ఉంచుకున్నాడు. రెండో కుమారుడు రాజేందర్ తండ్రి పాసు పుస్తకాన్ని బ్యాంకులో పెట్టి లోన్ తీసుకున్నాడు. విషయం తెలిసిన పెద్ద కుమారుడు రమేశ్ తమ్ముడు రాజేందర్‌ను లోన్ కట్టి పాసు పుస్తకం తేవాలని, తనకు కూడా డబ్బులు అవసరం ఉన్నాయని, మళ్లీ లోన్ తీసుకుందామని చెప్పాడు. అయినప్పటికీ పాసు పుస్తకం తేకపోవడంతో పలుమార్లు పంచాయతీలు సైతం జరిగాయి. పెద్ద మనుషుల వద్ద పంచాయితీ పెడుతావా? నిన్ను ఎప్పటికైనా చంపుతానని రాజేందర్ అన్న రమేశ్‌ను బెదిరించాడు. ఈ క్రమంలో 20-09-2020న రమేశ్ తన ఇంటి ముందు నిద్రిస్తుండగా రాజేందర్ అన్నపై దాడి చేశాడు. దీంతో రమేశ్ మెడకు తీవ్ర గాయమైంది. రమేశ్ అరవడంతో అతడి భార్య శ్రీలత, కూతురు సింధూజ అడ్డుకున్నారు. శ్రీలతను సైతం రాజేందర్ రాడ్‌తో కొట్టడంతో ఆమె కింద పడిపోయింది. గమనించిన చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకోవడంతో రాజేందర్ పారిపోయాడు. రమేశ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై ఉమ కేసు నమోదు చేశారు. కేసును విచారించిన కోర్టు రాజేందర్‌కు జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు.

ముగ్గురికి తీవ్ర గాయాలు

నర్సంపేట రూరల్, జనవరి 5 : రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన సర్వాపురం శివారు నర్సంపేట-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణంలోని కమలాపురం గ్రామానికి చెందిన ముఖేశ్, మణికంఠ, కల్యాణి ద్విచక్ర వాహనంపై ఖానాపురం మండల కేంద్రానికి వెళ్లారు. సాయంత్రం బైక్‌పై ఖానాపురం నుంచి నర్సంపేటకు తిరిగి వస్తుండగా సర్వాపురం శివారులోని ఓ రైస్ మిల్లు వద్ద యూటర్న్ తీసుకున్న లారీని ఢీకొట్టారు. ముఖేశ్, మణికంఠ, కల్యాణి బైక్ పైనుంచి కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారిని పట్టణంలోని జిల్లా దవాఖాన తరలించారు. మెరుగైన చికిత్స కోసం వైద్యులు ఎంజీఎం దవాఖానకు రెఫర్ చేశారు.

వ్యక్తి ఆత్మహత్య

న్యూశాయంపేట, జనవరి 5 : పెట్రోల్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట గాంధీనగర్‌లో నివాసముంటున్న ఎస్‌కే యాకూబ్ కారు వాష్ సెంటర్‌లో పని చేస్తుండేవాడు. యాకూబ్ ఇల్లు కట్టుకోవడానికి చోళ ఫైనాన్స్‌లో రూ.8లక్షల లోన్ తీసుకుని 5 సంవత్సరాలు ఈఎంఐ కట్టాడు. తర్వాత డబ్బుల విషయంలో ఇబ్బందులు తలెత్తడంతో తన తండ్రి సహాయంతో లోన్ తీర్చేశాడు. ఇటీవల తన కూతురుకు ఎలా పెళ్లి చేయాలనే కుమిలిపోతూ ఒంటిపైన పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తన భర్త మరణంపై ఎలాంటి అనుమానం లేదని భార్య ఫైసిన్ ఫిర్యాదు మేరకు కాజీపేట సీఐ సార్ల రాజు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దాడి చేసిన వ్యక్తుల అరెస్టు

ఖిలావరంగల్, జనవరి 5 : మద్యం మత్తులో దాడి చేసిన వ్యక్తులను శుక్రవారం మిల్స్‌కాలనీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మిల్స్‌కాలనీ సీఐ సురేశ్ కథనం ప్రకారం.. ఈ నెల 31న వరంగల్ ఉర్సు బీఆర్‌నగర్‌లో మహేందర్‌పై అదే ప్రాంతానికి చెందిన మహేశ్, సంపత్‌తోపాటు మరో వ్యక్తి మద్యం సేవించి, ఇనుప రాడ్లు, గాజు పెంకులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

ఎంజీఎంను సందర్శించిన ప్రత్యేక అధికారి

వరంగల్ చౌరస్తా, జనవరి 5 : ఎంజీఎం దవాఖానను శుక్రవారం ఐఎఫ్ఎస్ ప్రత్యేక అధికారి కృష్ణ సందర్శించారు. ఇటీవల ఎంజీఎంలో మంత్రి కొండా సురేఖ మౌలిక వసతులపై సమీక్షించిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిధుల మంజూరు, దవాఖాన అభివృద్ధి, వసతుల కల్పనపై ఆయన సమగ్ర సమాచారం సేకరించారు. నివేదిక రూపొందించేందుకు సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలు విభాగాల అధిపతులతో ఆయన సమీక్షించారు.

22 నుంచి కేయూలో స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు

హనుమకొండ చౌరస్తా జనవరి 5 : ఈ నెల 22 నుంచి మార్చి 1వ తేదీ వరకు విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్ ఆధ్వర్యంలో 6 వారాల స్పోకెన్ ఇంగ్లిష్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్‌పై తరగతులు నిర్వహిస్తున్నట్లు సంచాలకులు మేఘనారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు రూ.వెయ్యి చెల్లించాలని, ఇతరులు రూ.1500 చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు www.kakatiya.ac.in సంప్రదించాలని తెలిపారు.

ఐనవోలు : శోభాయాత్రలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

అయోధ్య అక్షింతల పంపిణీ

ఐనవోలు/చెన్నారావుపేట, జనవరి 5: అయోధ్య నుంచి తీసుకొచ్చిన అక్షింతలను మండలకేంద్రంలో శుక్రవారం పంపిణీ చేశారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి అక్షింతల పంపిణీ, శోభాయాత్రలో పాల్గొన్నారు. అలాగే, చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామంలో అక్షింతలు పంపిణీ చేశారు.

ఆత్మకూరు తహసీల్దార్ బదిలీ

ఆత్మకూరు, జనవరి 5 : ఆత్మకూరు తహసీల్దార్ సురేశ్‌కుమార్ గురువారం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పరకాల తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డిని నియమిస్తూ కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. సురేశ్‌కుమార్‌ను కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా నియమించారు.

మండల సభ వాయిదా

శాయంపేట , జనవరి 5 : శాయంపేట మండల సభను శుక్రవారం కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. 12 మంది ఎంపీటీసీలకు శాయంపేట ఎంపీటీసీ చంద్రప్రకాశ్, పత్తిపాక ఎంపీటీసీ ఐలయ్య మాత్రమే సభకు వచ్చారు. ఎంపీపీ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ లతా లక్ష్మిరెడ్డి సహా మిగిలిన ఎంపీటీసీలు హాజరు కాలేదు. దీంతో సభను వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

హనుమకొండ జిల్లా ఎస్సీ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా జగన్‌మోహన్

హనుమకొండ చౌరస్తా జనవరి 5 : హనుమకొండ జిల్లా షెడ్యూల్ కులాల స్టడీ సెంటర్ నూతన డైరెక్టర్‌గా డాక్టర్ కొంగర జగన్‌మోహన్‌ను నియమిస్తూ కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అభివృద్ధి అధికారి నిర్మల ఆయనకు నియామక పత్రం అందజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న అరూరి రమేశ్

ప్రజాక్షేత్రంలోనే ఉంటా..

పేదల సంక్షేమం కోసం పని చేస్తా.. మాజీ ఎమ్మెల్యే అరూరి

న్యూశాయంపేట, జనవరి 5 : ప్రతి నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉండి పేదల సంక్షేమం కోసం పని చేస్తానని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. హసన్‌పర్తి మండలాధ్యక్షుడు బండి రజినీకుమార్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో హంటర్‌రోడ్డులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేండ్లు ప్రజల సంక్షేమం కోసమే పని చేశానన్నారు. త్వరలో జరుగనున్న సర్పంచ్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీత-రాజు, జడ్పీటీసీ సునీత-ప్రసాద్, వైస్ ఎంపీపీ రత్నాకర్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, విజయ్, మాజీ జడ్పీటీసీ సుభాష్ పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

సేవా రంగంలో ముందుండాలి

మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్

వరంగల్, జనవరి 5 : స్వచ్ఛంద సంస్థలు సేవా రంగంలో ముందుండాలని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం భద్రకాళీ ఆలయ ప్రాంగణంలో మదర్ ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 సంవత్సరాల నుంచి మదర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడె మోటె చిరంజీవి, నాయకులు పరశురాములు, రజినీకాంత్, సారంగపాణి, శ్రీకర్, నర్సింగ్, జాగృతి శ్రీకాంత్ పాల్గొన్నారు.

'పార్టీ సమావేశాలుగా మారుస్తున్నారు'

ఖిలావరంగల్, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ సమావేశాలుగా మారుస్తున్నారని బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు బోగి సురేశ్ విమర్శించారు. తూర్పుకోట పోచమ్మ గుడి వద్ద శుక్రవారం జరిగిన ప్రజాపాలనలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్, అధికారులను పక్కనబెట్టి కాంగ్రెస్ నాయకులు ఉపన్యాసాలు చేయడంపై అభ్యంతరాలు వ్యక్తం చేశామని, దీంతో కాంగ్రెస్ నాయకులు గొడవకు దిగారని ఆరోపించారు. పోలీసులు కూడా వారికే మద్దతు పలుకుతున్నారని విమర్శించారు. ఇదే విషయాన్ని కలెక్టర్, సీపీ దృష్టికి తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదు

5వ డివిజన్ అధ్యక్షుడు పున్నంచందర్

హనుమకొండ చౌరస్తా, జనవరి 5 : బీఆర్ఎస్ పార్టీని వీడేదని లేదని, దాస్యం వినయ్‌భాస్కర్‌తోనే తమ ప్రయాణమని 5వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పున్నంచందర్ అన్నారు. శుక్రవారం దాసరివాడలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పండుగ సాగర్, జాగృతి నాయకుడు సాయి, బీసీ అధ్యక్షుడు రవి, రఘు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సమ్మయ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లత పాల్గొన్నారు.

భారత జాగృతిలో బీజేవైఎం నాయకుల చేరిక

నయీంనగర్, జనవరి 5 : భారత జాగృతి ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ సమక్షంలో బీజేవైం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కల్లూరి పవన్, 53వ డివిజన్ బీజేవైఎం సెక్రటరీ ధీరజ్ వడ్డేపల్లిలోని కార్యాలయంలో భారత జాగృతిలో చేరారు. వారికి ఆయన కండువా కప్పి ఆ